నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

నిజాంపేట్: విద్యుత్ ఫీడర్ల నిర్వహణ, చెట్ల కొమ్మల తొలగింపు నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడ నుందని ప్రగతినగర్ ఏఈ సమ్మయ్య ఓ ప్రక టనలో తెలిపారు. 11కేవీ మిథిలానగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, అదే విధంగా 11కేవీ డాక్టర్స్ కాలనీ ఫీడర్ పరి ధిలో మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వెంకటేశ్వర ఆలయం, మిథిలానగర్ సర్కిల్, ఆర్‌కే లేఅ వుట్, ఆదిత్య వెంచర్, మున్సిపల్ కార్యాల యం, జూడో షాపింగ్ మాల్, తిరుమల ఫర్నిచర్ ప్రాంతాల్లో సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

బాచుపల్లి సెక్షన్ పరిధిలో..

◆ మల్లంపేట్, ఏసీ టైర్స్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెయిన్‌బో కాలనీ, డైమాండ్ కాలనీ, కేఆర్‌సీఆర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ శాంతకుమార్ తెలిపారు.

బౌరంపేట సబ్‌స్టేషన్ పరిధిలో

దుండిగల్: చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా బౌరంపేట సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సాయికిరణ్ తెలి పారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కేవీఆర్ కాలనీ, నేచర్ బౌంటీ, స్ప్రింగ్ వుడ్స్, లేక్‌రిడ్జ్ హోమ్స్, జీఎస్ఎస్ విల్లాస్, స్టెర్లింగ్ హోమ్స్, శంభీ పూర్, మహేశ్వరం ప్రాంతాలు, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు సింహపూరికాలనీ, డాలర్ డ్రీమ్స్, ఎస్‌బీఐ కాలనీ, నెక్స్ విల్లాస్, గోకుల్ బృం దావన్, డీఆర్‌కే కళాశాల తదితర ప్రాం తాల్లో సరఫరా ఉండదన్నారు.

విద్యాశాఖ..మొద్దునిద్ర

శిథిలావస్థలో పాఠశాల.. పట్టించుకోని అధికారులు



శిథిలావస్థకు చేరిన గాజులరామారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల

సుభాష్‌నగర్: గ్రామ పంచాయతీ నుంచి జీహెచ్ ఎంసీలో విలీనం అనంతరం డివిజన్, ప్రస్తుతం సర్కిల్‌గా ఏర్పడినా ఆ పాఠశాల మాత్రం ఏమాత్రం మారలేదు. అక్కడ పలక బలపం పట్టి చదువుకున్న వ్యక్తి ఎమ్మెల్యేగా కాగా చాలా మంది ప్రభుత్వ ఉద్యోగాల్లో, ఉన్నత స్థాయిలలో స్థిరపడ్డారు. ప్రస్తుతం ఆ పాఠశాల సమస్యల వలయంలో చిక్కుకుంది. ఎప్పుడు కూలుతుం తో తెలియని పరిస్థితి నెలకొంది.

◆ గాజులరామారం గ్రామంలోని మండల పరి షత్ స్కూల్ 50 సంవత్సరాల నుంచి కొనసా గుతోంది. ప్రస్తుతం ఒకటి నుంచి 5వ తరగతి వరకు గాను 138 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రస్తుతం ఆ భవనం శిథి లావస్థకు చేరుకుంది. గోడలు బీటలు వారి, స్లాబులు పెచ్చులూడి ప్రమాదకరంగా మారింది.



◆ రానున్న వర్షాకాలంలో ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుదోనని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ భవనాన్ని కూల్చివేసి ఆ స్థానంలో నూతన భవనాన్ని నిర్మించాలని కోరుతున్నారు.

చినుకు పడితే చిత్తడే...

చినుకు పడిందంటే చాలు వర్షపు నీరు స్లాబ్ నుం చి పాఠశాలలోకి వచ్చి చేరుతోంది. దీంతో పడరాని పాట్లు పడుతున్నారు. ఈ విషయమై గతంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా శూన్యం.


బీటలు వారిన స్లాబును చూపిస్తున్న స్థానికులు

ఇటీవల రూ. 2లక్షలు మంజూరు...

మన ఊరి మనబడి కార్యక్రమంలో భాగంగా గాజుల రామారం మండల పరిషత్ స్కూల్ కు మరమ్మత్తుల నిమిత్తం రూ.2లక్షలు మంజూర య్యాయి. కూలడానికి సిద్ధంగా ఉన్న పాత భవ నానికి బదులు రెండు గదులతో కూడిన కొత్త భవనంలో ఉన్న కరెంటు మరమ్మతులకు రూ.50 వేలు ఖర్చు పెట్టారు. మిగతా రూ.1.5లక్షలు అలాగే ఉన్నాయి.

అధికారులు పట్టించుకోవాలి



శిథిలావస్థ చేరిన పాఠశాల భవనం విషయమై అధికారు లకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఈ వేసవి కాలంలో పాత భవనాన్ని కూల్చివేసి కొత్త భవనం నిర్మిస్తే బాగుండేది. కానీ అధి కారులు ఆ దిశగా ఆలోచన చేయలేదు. వర్షా కాలంలో జరగరానిది ఏదైనా జరుగితే దీనికి బాధ్యులు ఎవరు.? ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని పాత భవనాన్ని కూల్చివేసి కొత్త భవనాన్ని నిర్మించాలి.

– కిరణ్, గాజులరామారం

ప్రతిపాదనలు రూపొందించాం



గాజులరామారం లో శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం స్థానంలో కొత్త భవనాన్ని నిర్మించేందుకు ప్రతిపాదన ను రూపొందించి పై అధికారులకు నివే దించాం. త్వరలో పాత భవనాన్ని కూల్చి వేస్తాం. ఆ స్థానంలో కొత్త భవనం నిర్మించేలా చర్యలు తీసుకుంటాం.

– వసంతకుమారి,
కుత్బుల్లాపూర్ ఎంఈఓ

డ్రైనేజీ వ్యర్థాలను తొలగించండి


చింతల్ మార్కెట్ రోడ్డులో డ్రైనేజీ వ్యర్థాలు

రంగారెడ్డినగర్: డ్రైనేజీ వ్యర్థాలతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. చింతల్ మార్కెట్ రోడ్డులో ఇటీవల డ్రైనేజీ మ్యాన్ హోల్‌కు మరమ్మతులు నిర్వహించిన జలమండలి కాంట్రాక్టర్ వ్యర్థాలను తరలించకుండా రోడ్డుపైనే వదిలి చేతులు దులుపుకు న్నారు. నిత్యం రద్దీగా ఉండే రోడ్డు మార్గం కావడంతో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు వ్యర్థాలను తరలించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పుస్తక పఠనాన్ని అలవాటుగా చేయాలి

హిమాయత్‌నగర్: తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లలకు పుస్తకాలు చదవడాన్ని అలవాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రముఖ విద్యావేత్త, సాహితీవేత్త వాడ్రేవు చిన వీరభద్రుడు అన్నారు. మరో గ్రంథాలయ ఉద్యమకారుడు కాసుల రవికుమార్ మంచి కంటి వరంగల్ జిల్లా నర్సంపేట నుండి మే 26న తెలం గాణ వ్యాప్తంగా మరో గ్రంథాలయ ఉద్యమ యాత్రను ప్రారం భించారు. ఈ యాత్ర మొదటి దశ ముగింపు సభ శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో నిర్వహిం చారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ విద్యావేత్త సాహితీవేత్త వాడ్రేవు చిన వీరభద్రుడు, హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు, కవి యాకూబ్, బాల చెలిమి నిర్వాహకులు ప్రముఖ విద్యావేత్త మణికొండ వేదకుమార్, గ్రంథాలయ పితామహ పద్మశ్రీ వెంకట రమణయ్య మనువడు అయ్యంకి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల సాధనకు ఉద్యమిద్దాం

పంజగుట్ట: గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే అడ్డువచ్చిన 50 శాతం రిజర్వేషన్ల సీలింగ్, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం కల్పించినప్పుడు ఎందుకు అడ్డురాలేదని పలు గిరిజన సంఘాలు ప్రభుత్వాన్ని ప్రశ్నించాయి. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్డ్‌లో గవ ర్నర్‌కు అధికారాలే లేనట్లుగా గిరిజనుల రిజర్వేషన్లు ఆపెయ్యడం బాధాకరమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో చైర్మన్ భూక్యా సంజీవ్ నాయక్ అధ్యక్ష తన గిరిజన రిజర్వేషన్లు–ప్రమోషన్లు, రక్షణ అనే అంశంపై రౌండ్‌టే బుల్ సమావేశం నిర్వహించారు. మాజీ ఎంపీ నగేష్, భూక్యా సం జీవ్ నాయక్, వివిధ గిరిజన సంఘాల నాయకులు ఎం.మల్లయ్య, మలోతు రామారావు, సోమేష్, గణేష్ నాయక్, కరాటే రాజు, కిషన్ నాయక్, ప్రొఫెసర్ శంకర్, పి.వి.రమణ, సంపత్, నగేష్ తదిత రులు పాల్గొన్నారు.

'ట్రెటా' నూతన అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

హిమాయత్‌నగర్: తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయీస్ అండ్ టీచర్స్ అసోసియేషన్ (ట్రెటా) రాష్ట్ర అధ్యక్షుడిగా పి.ఎస్.వినోద్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పూరి వెంకటయ్య ఎన్నికయ్యారు. వీరు రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ సందర్భంగా శుక్ర వారం బషీర్‌బాగ్‌లో వినోద్ కుమార్, పూరి వెంకటయ్య మాట్లా డుతూ... రిటైర్డ్ ఉద్యోగుల సమస్య లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ విషయంలో రాజీపడకుండా సాగుతామన్నారు.

సినీ పరిశ్రమలో అవకాశాలు రాక..

దొంగగా మారిన సినీ మేకప్ ఆర్టిస్ట్

బంజారాహిల్స్: సినిమాల్లో మేకప్ ఆర్టిస్ట్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి కొంతకాలంగా పరిశ్రమలో అవకాశాలు దక్కక పొట్టకూటి కోసం దొంగత నాలకు పాల్పడుతూ కటకటాలపాలయ్యాడు. వివరాల్లోకి వెళితే... శ్రీకృష్ణానగర్‌లో నివసించే పొట్లూరి చంద్రశేఖర్ మేకప్ ఆర్టిస్ట్‌గా సినీ పరి శ్రమలో పనిచేస్తున్నాడు. గత నాలుగు నెలల నుంచి సినిమా షూటింగ్‌లు తగ్గిపోవడంతో అవకాశాలు రావడం లేదు. పూటగడవడమే కష్టంగా మారడంతో బయట దొంగతనం చేస్తూ ఆ సొత్తును విక్రయిస్తూ పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్నాడు. మే 25వ తేదీన బం జారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సాయి వైన్స్ సమీపంలో ఓ స్కూటర్ దొంగతనం చేసి తనకు తెలిసిన రెడ్డి నాగవీర వెంకట సత్యనారా యణ వద్ద కుదువపెట్టాడు. బాధితుడు పోలీ సులకు ఫిర్యాదు చేయగా సీసీ ఫుటేజీల ఆధా రంగా చంద్రశేఖర్‌ను అరెస్టు చేశారు. తాను చోరీ చేసిన స్కూటర్లను సత్యనారాయణ వద్ద కుదువపెట్టడం గురించి చెప్పాడు. దీంతో ఇద్ద రినీ అరెస్టు చేసి నాలుగు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం రిమాండ్‌కు తరలిం చారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ చూపి బంజారాహిల్స్ డీఐ బషీర్ అహ్మద్, ఎస్ఐ కె.వెంకటేష్‌లను బంజారాహిల్స్ ఏసీపీ సామల వెంకట్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందిం చారు.

క్యాబ్ అడ్డగించి దోచుకున్న దొంగల అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ హన్మంతరావు

జీడిమెట్ల: రోడ్డుపై వెళ్లే వారిని బెదిరించి భయభ్రాంతులకు గురి చేసి అందినకా డికి దోచుకుంటున్న ఆరుగురు యువకు లను జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బాలానగర్ ఏసీపీ హన్మంతరావు, జీడిమెట్ల సీఐ పి.శ్రీనివాసరావు వివరాల ప్రకారం.. గుండ్లపోచంపల్లి గ్రామానికి చెందిన కొం డస్వామి నానక్‌రామ్‌గూడలోని ఓ సాఫ్ట్ వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు.

◆ మే 30న తెల్లవారు జామున స్వామి తనతో పనిచేసే ఉద్యోగి సౌమ్యతో కలిసి కంపెనీకి చెం దిన క్యాబ్‌లో షాపూర్‌నగర్ వైపు వస్తున్నాడు. వీరు ప్రయాణిస్తున్న కారు షాపూర్‌నగర్‌లోని నెహ్రూనగర్‌కు చేరుకోగానే షాపూర్‌నగర్ మహ్మద్ మాజిద్(23), అన్నారం అఖిల్(24), టి.రాజాసింగ్, కార్తిక్, చందు, మగ్దల్ చింటులు కారుకు అడ్డుగా వచ్చారు.

◆ కారు తాళాలు కారులో ఉన్న ఇద్దరి సెల్‌ఫోన్‌లు లాక్కున్నారు. అనంతరం కారు డ్రైవర్ అనిల్‌కుమార్ కారు తాళాలు ఇవ్వాలని అడగగా అతిడిపై ఏ1 మజీద్ దాడిచేశాడు. అనంతరం వారు ఆరుగురు రెండు ద్విచక్రవావా హనాలపై అక్కడ నుంచి పారిపోయారు.

ఆ తర్వాత దంపతుల నుంచి బైక్ లాక్కుని

◆ అనంతరం వారు ఆరుగురు బాలానగర్ చౌర స్తాకు చేరుకున్నారు. అక్కడ ద్విచక్రవాహనం పైన వస్తున్న దంపతులను ఆపారు. వారి ద్విచ క్రవాహనం లాక్కుని పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీ సులు శుక్రవారం ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ద్విచక్రవాహ నం, సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని రిమాం డ్‌కు తరలించారు.

బెదిరించి.. పెళ్లికి ఒప్పుకునేలా చేసి..


చివరకు అమ్మాయి ఆత్మహత్య చేసుకునేలా చేశాడు!


నిందితుడు
అఖిల్‌సాయిగౌడ్

జీడిమెట్ల: చచ్చిపోతానంటూ బెదిరిం చి... అమ్మాయి ఒప్పుకునేలా చేసి... చివరకు అమ్మాయి ఆత్మహత్యకు కార ణమైన యువకుడిని జీడిమెట్ల పోలీ సులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిం చారు. బాలానగర్ ఏసీపీ హన్మంత రావు, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాస రావు వివరాల ప్రకారం.. షాపూర్‌నగర్ ఎన్ఎల్‌బి నగర్‌కు చెందిన ఒరుగంటి వెంకటేష్‌గౌడ్ కుమారుడు అఖిల్‌సాయిగౌ డ్(26) అదే ప్రాంతానికి చెందిన బాలబోయిన కుమార్ కుమార్తె అఖిల(22) వెంటపడి తనను ప్రేమించాలని 8సంవత్సరాల క్రితం ఒత్తిడి చేశాడు. తనను ప్రేమించకుంటే ఆత్మహత్య చేసుకుంటానని సాయిగౌడ్ అఖిలపై తీవ్రమైన ఒత్తిడి చేయగా అఖిల సాయిగౌడ్ ప్రేమను ఒప్పుకుంది.

● అనంతరం విషయాన్ని తల్లిదం డ్రులకు తెలపగా వారుసైతం ఒప్పు కున్నారు. కొద్ది నెలలుగా సాయిగౌడ్ అఖిలను మానసికంగా, శారీరకంగా హింసించేవాడు. అంతటితో ఆగకుం డా అఖిలపై రోడ్డుపైనే అందరూ చూస్తుండగానే చేయి చేసుకున్నాడు. సాయిగౌడ్ హింస తట్టుకోలేక అఖిల మే 28న ఇంట్లోని బెడ్‌రూంలో ఉరేసుకుని ఆత్మ హత్యకు చేసుకుంది. ఆమె ఆత్మహత్య చేసుకునే ముందు 10పేజీల సూసైడ్ నోట రాసి చని పోయింది. అఖిల తండ్రికుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్ర వారం అఖిల్‌గౌడ్‌పై ఐపీసీ–306కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

అదుపు తప్పి డివైడర్‌పై ఎక్కిన కారు


సుచిత్ర చౌరస్తాలో డివైడర్ ఎక్కిన కారు

కుత్బుల్లాపూర్: వేగంగా వెళ్తున్న కారు అదుపు తప్పి డివైడర్‌పై ఎక్కిన ఘటన జీడిమెట్ల డివి జన్ పరిధి సుచిత్ర చౌరస్తాలో చోటు చేసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం మేడ్చల్ నుంచి సుచిత్ర వైపు వస్తున్న హోండా సిటీ కారు (టీఎల్ 2సీ 4క్యూ6094) ఫ్లైఓవర్ పనులు జరుగుతున్న ప్రాంతానికి రాగానే అదుపు తప్పి డివైడర్‌పైకి ఎక్కింది. దీంతో కొద్ది సేపు ట్రాఫిక్ జామైంది. సమాచారం అందుకున్న అల్వాల్ ట్రాఫిక్ పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకుని కారును పక్కకు తప్పించారు. అతి వేగంగా కారణంగానే కారు డివైడర్ ఎక్కినట్లు పేర్కొన్నారు.

పొగాకు ఏ రూపంలో ఉన్నా బ్యాన్ చేయాలి

పంజగుట్ట: ప్రతి సంవత్సరం ప్రపంచవ్యా ప్తంగా 50 లక్షల మంది పొగాకు ఉత్పత్తు లవల్ల చనిపోతున్నారని ఇది ఇలానే కొన సాగితే 2030 నాటికి సంవత్సరానికి 80 లక్షలకు పెరిగే అవకాశం ఉందని పలు వురు వైద్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ రావూస్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్, డాక్టర్ ఒ.నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, సాయం ఆర్గనైజేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మే 1 నుంచి 31 వరకు పొగాకు వ్యతిరేక మాసోత్సవం ముగింపు కార్యక్రమం శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహిం చారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఎ.అ శోక్, నిమ్స్ సర్జికల్ అంకాలజీ మాజీ హెచ్‌ఓడీ డాక్టర్ జి.సూర్యనారాయణ రాజు, ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్ ఐ.చిట్టిబా బు, డాక్టర్ ఒ.నాగేశ్వరరావు మాట్లాడా న్నారు. దైవజ్ఞ శర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సాయం ఫౌండేషన్ కో ఫౌండర్ సుధీర్, మ్యూజిక్ డైరెక్టర్ బల్లేప ల్లి మోహన్, కుసుమ భోగరాజు తదిత రులు పాల్గొన్నారు.

నిమ్స్ ఉద్యోగుల సేవలు స్ఫూర్తిదాయకం

లక్డీకాపూల్: ఆస్పత్రికి వస్తున్న రోగులకు ఉద్యోగులు అందిస్తున్న సేవలు స్ఫూర్తిదా యకమని నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప అన్నారు. శుక్రవారం నిమ్స్ ఉద్యో గులు పలువురు ఉద్యోగ విరమణ చెం దారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని లెర్నింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ఆయా ఉద్యోగులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డైరెక్టర్ పదవీ విరమణ పొందిన ఫైనాన్స్ కంట్రోలర్ శ్రీధర్, ల్యాబ్ అసిస్టెం ట్ గిరిధర్, స్టాఫ్ నర్సు తిరుపతమ్మ, సీనియర్ ఫార్మసిస్ట్ ఉషారాణి, ఏసీ మెకా నిక్ నాగేశ్వర్ రావ్, సీనియర్ రేడియో గ్రాఫర్ తిరుపతి రావులను ఘనంగా సత్క రించారు.

'నిమ్స్ అభివృద్ధి పనులతో ప్రజలకు ఇబ్బంది కలగొద్దు'

పంజగుట్ట: నిమ్స్ అభివృద్ధి పనులు వేగం గా సాగుతున్న నేపథ్యంలో ఎర్రమంజిల్ పక్కనే ఉన్న రామకృష్ణానగర్ బస్తీకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి పి.విజయారెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదరా బాద్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమరి ్పంచారు. అనంతరం వివిధ శాఖల అధికా రులతో కలిసి ఎర్రమంజిల్, రామకృష్ణాన గర్‌లలో పర్యటించారు. నిమ్స్ అభివృద్ధి పనులు సాగుతున్న నేపథ్యంలో పక్కనే ఉన్న రామకృష్ణానగర్ వాసులకు మంచి నీరు, సీవరేజీ, రోడ్లు ఇతరత్రా ఇబ్బం దులు కలగకుండా చూసుకోవాలని ఆర్ అండ్‌బీ, వాటర్‌వర్క్స్, జీహెచ్‌ఎంసీ, విద్యుత్ అధికారులకు సూచించారు. పనులు కొనసాగుతున్న ప్రాంతంలో ఉన్న అమ్మవారి ఆలయం, ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాలను మరోచోటుకు తర లించాకే తొలగించాలని స్థానికులు అధికా రులను కోరారు.

'ఆర్కిడ్స్'లో కాస్మిక్ సెలబ్రేషన్


స్పేస్ షిప్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు

దుండిగల్: బౌరంపేట్‌లోని ఆర్కిడ్స్ ద ఇంటర్నే షనల్ స్కూల్‌లో శుక్రవారం 'గో కాస్మో–యు వర్ టికెట్ టు స్పేస్'పేరిట కాస్మిక్ సెలబ్రేష న్‌ను ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రోగ్రామ్‌ను అకాడమిక్స్ వీపీ అన్నా మారియ నొరోన్హా, ప్రిన్సిపాల్ తబస్సుమ్ జైదీ, హర్షా గుప్తా, జోనల్ హెడ్ ఎన్. రవినాయక్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్ట్రోనామీ ఫెయిర్ గో కాస్మోలో పాల్గొనే వారికి పలు యాక్టి విటీలు నిర్వహించారు. క్రిటికల్ థింకింగ్, ప్రాబ్ల మ్–సాల్వింగ్ అమరియు స్పేస్, ఏలియన్ ఎన కౌంటర్, ప్లానెటరీ పాండర్, గ్రావిటేషనల్ జిమ్, కామెట్ క్రాఫ్టింగ్, కాస్మిక్ కొల్లైడర్, వర్చువల్ వొయాజర్, స్టెల్లార్ స్పెక్టకల్, స్టార్ సీకర్, స్పిన్నింగ్ స్పేస్‌షిప్ వర్క్‌షాప్ వంటి యాక్టివి టీలు ఏర్పాటు చేయగా విద్యార్థులు ఉత్సాహం గా పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వీపీ అన్నా మారియ,
ప్రిన్సిపాల్ తబస్సుమ్ జైదీ

హరితహారానికి మొక్కలు సిద్ధం


హెచ్‌ఎంటీ పైప్‌లైన్ రోడ్డులోని నర్సరీలో మొక్కలు

జగద్గిరిగుట్ట: వచ్చే నెలలో నిర్వహించే హరితహారానికి జీహెచ్‌ఎంసీ అధికారులు మొక్కలు సిద్ధం చేస్తున్నారు. హెచ్‌ఎంటీ పైప్‌లైన్ రోడ్డులో డంప్‌యార్డ్ తొలగించిన తర్వాత అదే స్థలంలో సుమారు 7 ఎకరాలలో ఓ నర్సరీ ఏర్పాటు చేసారు. కూకట్‌పల్లి జోన్‌కు పరిధిలోని కూకట్‌పల్లి, మూసాపేట్, గాజులరామారం, కుత్బుల్లాపూర్, అల్వాల్ సర్కిల్‌లలో ఉపయోగించుటకు ఈ నర్సరీని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి సుమారు 8.5 లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నాయని యూబీడీ డిప్యూటీ డైరెక్టర్ పద్మ నాభం తెలియజేశారు. 5 సర్కిల్‌లలో మేనేజర్‌లు, డివిజన్‌కి ఒకరు చొప్పున 28 మంది సూపర్‌వైజర్లు ఈ కార్యక్రమంలో పాలు పంచుకోనున్నట్లు ఆయన తెలిపారు.

ఇళ్ల మధ్య నుంచి పరిశ్రమలను తరలించాలి


ఓ పరిశ్రమ నుంచి వెలువడుతున్న పొగలు

జీడిమెట్ల: పరిశ్రమల నుంచి వెలు వడే కాలుష్యం వలన సమీప కాల నీల ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు. ముఖ్యంగా సుభాష్‌నగర్ డివిజన్‌లోని గంపలబస్తీ, అయో ధ్యనగర్, వెంకటాద్రినగర్, సుభా ష్‌నగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.నివాసాల మధ్య పరిశ్రమలు కొనసాగుతుండటం తో ప్రతినిత్యం శబ్ద, వాయు కాలు ష్యాలు విపరీతంగా వెలువడతు న్నాయి. ఎప్పుడ ఏ పరిశ్రమ నుం చి రసాయనాల పొగలు వస్తా యోనని నిత్యం భయపడుతూ ఉంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు కాలుష్యకారకాల మధ్యనే కాలం వెల్లదీస్తున్నారు.

◆ ఇళ్ల మధ్యలో నడుస్తున్న పరిశ్ర మలను అధికారులు పట్టించుకుని ఇతర ప్రాంతాలకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెసిడెన్షియల్ జోన్‌లో ఎలాంటి పరిశ్రమలు నడప డానికి వీలులేదు అయినప్పటికీ కొంతమంది ఇక్కడే పరిశ్రమలు స్థాపించి ప్రజలకు ఇబ్బందులు కలుగజే స్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని ప్రజ లను కాలుష్యం బారి నుంచి రక్షించాలని ప్రజలు కోరు తున్నారు. ప్రజలు నివాసముంటున్న ప్రాంతాలను ఫ్రీ రెసిడెన్షియల్ జోన్‌గా చేయాలని ప్రజలు కోరుతు న్నారు.